# తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : [illegible]
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
26 నవంబర్ 2025
సంపుటి 99
సంచిక 3
పేజీలు 8
వెల రూ. 5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## అయోధ్య రామ మందిరంపై కాషాయ పతాకం..

– ప్రధాని మోదీ, భగవత్ చేతుల మీదుగా ధ్వజారోహణం



- అయోధ్య రామ మందిరంపై కాషాయ పతాకం
- ప్రధాని మోదీ, మోహన్ భగవత్ చేతుల మీదుగా ధ్వజారోహణ ఉత్సవం
- పారాచ్యూట్ నిపుణుడిచే ప్రత్యేకంగా తయారైన 22 అడుగుల జెండా
- మందిర నిర్మాణ పూర్తికి గుర్తుగా ఈ కార్యక్రమం
- రామ దర్బార్, సప్త మందిరాల్లో ప్రధాని ప్రత్యేక పూజలు

2




## మూడు విడతల్లో పోలింగ్

# మోగిన పంచాయతీ ఎన్నికల నగారా

తరంగాలు, డెస్క్, నవంబర్ 25 : తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని సాయంత్రం మీడియా సమావేశంలో ఎన్నికల వివరాలను వెల్లడించారు. మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. నోటిఫికేషన్ విడుదలైనందున తక్షణమే ఎన్నికల నియమావళి అమల్లోకి వస్తుందని ఆమె స్పష్టం చేశారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ జరుగుతుందని ఆమె తెలియజేశారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగుతుందని, ఆ తర్వాత మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు.....

మిగతా పేజీ 2 లో..

- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని
- నేటి నుంచి అమల్లోకి ఎన్నికల నియమావళి
- డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ సులభతరం



డ్యూటీలో మతపరమైన
## దీక్షలు కుదరవు..

– తెలంగాణ పోలీసు శాఖ కఠిన ఆదేశాలు

- విధి నిర్వహణలో దీక్షా వస్త్రాలు ధరించవద్దని ఆదేశం
- నిబంధనలు ఉల్లంఘించిన కంచన్‌బాగ్ ఎస్సైకి మెమో
- గడ్డం, జుట్టు పెంచడంపైనా నిషేధం

తరంగాలు, డెస్క్, నవంబర్ 25 : తెలంగాణ పోలీసు శాఖ తమ సిబ్బంది మతపరమైన దీక్షలు చేపట్టడంపై కీలక, కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. అయ్యప్ప దీక్ష వంటి మతపరమైన దీక్షల్లో ఉన్నవారు విధి నిర్వహణకు హాజరుకాకూడదని, తప్పనిసరిగా సెలవు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ నిబంధనలను ఉల్లంఘించి డ్యూటీలో దీక్షా వస్త్రాలతో కనిపించినందుకు సౌత్ ఈస్ట్ జోన్‌కు చెందిన కంచన్‌బాగ్ ఎస్సై కృష్ణకాంత్‌కు ఉన్నతాధికారులు మెమో జారీ చేశారు. ప్రస్తుతం అయ్యప్ప దీక్షల సీజన్ కావడంతో కానిస్టేబుళ్ల నుంచి ఉన్నతాధికారుల వరకు చాలామంది సిబ్బంది మాల ధరించారు. ఈ నేపథ్యంలో పోలీసు శాఖ ఈ కొత్త మార్గదర్శకాలను విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు యూనిఫామ్ లేకుండా నల్ల దుస్తులు, నల్ల కండువాలు ధరించడం, షూస్ లేకుండా తిరగడం వంటివి చేయరాదని హెడ్ ఆఫీస్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అలాగే, పోలీసులు విధుల్లో ఉన్నప్పుడు జుట్టు..

2

## తెలంగాణ పంచాయతీ ఎన్నికలు

### – బండి సంజయ్ బంపర్ ఆఫర్

- బీజేపీ సర్పంచ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే రూ.10 లక్షల నిధులు
- కరీంనగర్ ఓటర్లకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హామీ
- గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు మోసం చేశాయని ఆరోపణ
- తెలంగాణలో మూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రకటన
- ఎంపీ నిధులతో పాటు కేంద్ర నిధులు తీసుకొస్తానని వెల్లడి



తరంగాలు, డెస్క్, నవంబర్ 25 : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మంగళవారం కీలక ప్రకటన చేశారు. తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో బీజేపీ మద్దతు ఉన్న సర్పంచ్ అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకుంటే, ఆ గ్రామానికి తక్షణమే రూ.10 లక్షల అభివృద్ధి నిధులు అందిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ...

2

## రేవంత్ రెడ్డి ఒక్క దెబ్బతో అదానీ, అంబానీని దాటి పోవాలనుకుంటున్నారు : కేటీఆర్

- రూ.4 లక్షల కోట్లకు పైగా భూకుంభకోణం చేయాలని చూస్తున్నారని ఆరోపణ
- రేవంత్ రెడ్డి తన మునిమనవలు కూర్చుని తిన్నా తరగని ఆస్తి వెనుకేసుకోవాలని చూస్తున్నారని విమర్శ
- తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్న కేటీఆర్

తరంగాలు, డెస్క్ నవంబర్ 25 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకే దెబ్బతో అదానీ, అంబానీలను దాటిపోవాలని చూస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పారిశ్రామిక వాడల భూములను విక్రయించి రూ. 4 లక్షల కోట్లకు పైగా భూకుంభకోణానికి పాల్పడాలని చూస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి తమ మునిమనవలు, వారి మునిమనవలు కూడా కూర్చుని తిన్నా తరగని ఆస్తిని వెనుకేసుకోవాలనే దురుద్దేశంతోనే ఈ భూకుంభకోణానికి తెరలేపారని అన్నారు. తక్కువ ధరకు 9,292 ఎకరాలను ధారాదత్తం చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. ఇదివరకు పరిశ్రమలు, ప్రజల ఉపాధి కోసం ఇచ్చిన భూములలో ప్రైవేటు వ్యక్తులు అపార్టుమెంట్లు కడతామంటే ప్రభుత్వం అనుమతిస్తోందని అన్నారు. గత ఐదారు దశాబ్దాలుగా హైదరాబాద్ నగరంలో 21 పారిశ్రామిక..

2



## శాసనసభలో నేనే సీనియర్

### – ఉత్తమ్ కుమార్ రెడ్డి

- అసెంబ్లీకి వచ్చే వాళ్లలో మాత్రం తాను సీనియర్ నాయకుడినన్న మంత్రి
- ఏడుసార్లు ఒకే బీఫామ్‌పై గెలిచానన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి
- పునర్విభజన జరిగితే ప్రతి పార్లమెంటులో రెండు అసెంబ్లీ స్థానాలు పెరుగుతాయన్న మంత్రి



తరంగాలు, డెస్క్, నవంబర్ 25 : ప్రస్తుత శాసనసభలో తానే సీనియర్ అని తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కేసీఆర్ తనకంటే సీనియర్ అయినప్పటికీ సభకు రావడం లేదని ఆయన అన్నారు. ప్రస్తుతం అసెంబ్లీకి వచ్చే వారిలో మాత్రం తాను సీనియర్ నాయకుడినని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయమై ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. ఏడుసార్లు ఒకే పార్టీ బీఫామ్‌పై గెలిచిన వ్యక్తిని తానే అని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లు అమలులోకి వచ్చే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి రెండు అసెంబ్లీ స్థానాలు పెరుగుతాయని ఆయన అన్నారు.

## డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ సమావేశాలు

### – ఈ నెల 30న అఖిలపక్ష భేటీ

- పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు సర్వం సిద్ధం
- సభ సజావుగా సాగేందుకు కేంద్రం కసరత్తు
- ఓటర్ల జాబితా సవరణ అంశంపై కేంద్రాన్ని నిలదీసేందుకు సిద్ధమవుతున్న ప్రతిపక్షాలు



తరంగాలు, డెస్క్, నవంబర్ 25 : డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. సభా కార్యకలాపాలు సజావుగా సాగేలా చూసేందుకు అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చింది. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు నవంబర్ 30వ తేదీన ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ భేటీలో ప్రభుత్వం చర్చకు తీసుకురావాలనుకుంటున్న బిల్లులు, ఇతర ముఖ్యమైన అంశాలపై విపక్షాలకు వివరించి, వారి సహకారం కోరనుంది. డిసెంబర్ 1 నుంచి 19వ తేదీ వరకు జరగనున్న ఈ శీతాకాల సమావేశాల్లో మొత్తం 15 సిట్టింగ్‌లు ఉంటాయి. అయితే, ఈసారి సమావేశాలు వాడీవేడిగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ అంశాన్ని సభలో బలంగా ప్రస్తావించి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే సభలో అనుసరించాల్సిన వ్యూహం, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడం వంటి అంశాలపై చర్చించేందుకు విపక్షాలు కూడా ప్రత్యేకంగా సమావేశమయ్యే అవకాశం ఉంది. మొత్తం మీద, ఈ సమావేశాలు అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధానికి వేదికగా మారే సూచనలు కనిపిస్తున్నాయి.

## కూలిన బేస్‌మెంట్.. ఎమ్మెల్యే, కలెక్టర్ లకు తప్పిన ప్రమాదం

- గృహ నిర్మాణ పథకం కింద నిర్మిస్తున్న ఇళ్ల సందర్శనకు వెళ్లిన ఎమ్మెల్యే
- డబుల్ బెడ్రూం ఇళ్లను తనిఖీ చేస్తుండగా కూలిన బేస్‌మెంట్
- కిందపడిపోకుండా పట్టుకున్న అధికారులు, సహాయకులు



తరంగాలు, డెస్క్, నవంబర్ 25 : ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్, ఇతర అధికారులకు పెను ప్రమాదం తృటిలో తప్పింది. వేములవాడలో గృహ నిర్మాణ పథకం కింద నిర్మిస్తున్న ఇళ్లను సందర్శించడానికి వారు వెళ్లారు. వేములవాడ మున్సిపల్ పరిధిలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను తనిఖీ చేస్తుండగా బేస్‌మెంట్ కూలిపోయింది. సహాయకులు, అధికారులు వెంటనే స్పందించి ఎమ్మెల్యే కింద పడకుండా పట్టుకున్నారు...

2

# మోగిన పంచాయతీ ఎన్నికల నగారా
## - మూడు విడతల్లో పోలింగ్

మొదటిపేజీ తరువాయి.. చేపడతామని ఆమె అన్నారు. ఎన్నికల షెడ్యూల్‌ను సెప్టెంబర్ 29న ప్రకటించామని, కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న షెడ్యూల్‌పై స్టే వచ్చిందని ఆమె గుర్తు చేశారు. తొలి దశలో 4,200 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డులకు... రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలకు, 38,350 వార్డులకు... మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలకు, 36,452 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో మొత్తం 1.66 కోట్ల మంది గ్రామ ఓటర్లు ఉన్నారని ఆమె తెలిపారు. తొలి విడత పోలింగ్‌కు సంబంధించిన నామినేషన్లను నవంబర్ 27 నుంచి స్వీకరిస్తారు. రెండో విడత ఎన్నికలకు నవంబర్ 30 నుంచి, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్లను స్వీకరించనున్నట్లు ఆమె వెల్లడించారు.

# డ్యూటీలో మతపరమైన దీక్షలు కుదరవు..
## - తెలంగాణ పోలీసు శాఖ కఠిన ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి..
గడ్డం పెంచుకోవద్దని కూడా ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే, మతపరమైన దీక్షలను శాఖ వ్యతిరేకించడం లేదని, క్రమశిక్షణకే ప్రాధాన్యత ఇస్తున్నామని ఉన్నతాధికారులు చెబుతున్నారు. దీక్ష చేపట్టాలనుకునే వారు ముందస్తుగా అనుమతి తీసుకుంటే






రెండు నెలల వరకు సెలవులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. దీక్షలో ఉంటూ విధులకు హాజరుకావడం మాత్రం నిబంధనలకు విరుద్ధమని తేల్చిచెప్పారు.

# కూలిన బేస్‌మెంట్..
## ఎమ్మెల్యే, కలెక్టర్ లకు తప్పిన ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..
ఈ ఘటనపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి ఈ బేస్‌మెంట్ కూలడమే నిదర్శనమని బీఆర్ఎస్ ఆరోపించింది. బీఆర్ఎస్ విమర్శలపై ఆది శ్రీనివాస్ సైతం స్పందించారు. బీఆర్ఎస్ హయాంలో ఆమోదించబడిన కాంట్రాక్టర్లు ఈ ఇంటిని నిర్మించారని ఆది శ్రీనివాస్ అన్నారు. బీఆర్ఎస్ హయాంలో అన్నీ నాసిరకం పనులే జరిగాయనడానికి ఇదే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. బేస్‌మెంట్ మీద నిలబడిన వెంటనే అది కూలిపోయిందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో అడ్డదారిలో డబ్బులు దోచుకోవడానికి, కమీషన్లు పొందడానికి నాణ్యత లేని పనులు చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే ఈ బేస్‌మెంట్ నిర్మాణం చేపట్టారని అన్నారు. ఆ నిర్మాణాన్ని కూడా మధ్యలోనే వదిలేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినందున ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని నిర్ణయించామని, అందులో భాగంగానే కలెక్టర్, అధికారులతో కలిసి తాను తనిఖీలకు వెళ్లానని ఆది శ్రీనివాస్ తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన బ్యారేజీలు కూడా కూలిపోయాయని ఆరోపించారు. తమ ప్రభుత్వం వీలైనంత త్వరగా ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తుందని హామీ ఇచ్చారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం

- జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ లో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి వెల్లడి
- పాల్గొన్న కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి





తరంగాలు, ఆర్మూర్, నవంబర్ 25 : విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీస్తూ, వారిలో సృజనాత్మకతను పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని విజయ మేరీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సైన్స్ ఫేర్, ఇన్ స్పైర్ ప్రదర్శనను ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి సైన్స్ ఫేర్ లో విద్యార్థులు రూపొందించిన వైజ్ఞానిక ప్రదర్శన నమూనాలను ఎంతో ఆసక్తితో తిలకించారు. సుస్థిర అభివృద్ధి, లాభదాయకమైన కూరగాయల పంటల సాగు, సోలార్ వినియోగం, పర్యావరణ పరిరక్షణకు ఉపకరించే సాధనాలు, కాలుష్య నియంత్రణ, ఆరోగ్యకరమైన ఆహారం తదితర అంశాలపై సరికొత్త ఆలోచనలతో సృజనాత్మకతను జోడిస్తూ ప్రదర్శనలు రూపొందించిన

విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర, జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనల్లోనూ ప్రతిభను చాటి జిల్లా ప్రతిష్టను పెంపొందించాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సూచించారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే విధంగా సైన్స్ ఫేర్ లను విరివిరిగా నిర్వహించాలని, ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో కేవలం పాఠ్యాంశాలను నేర్చుకుంటే సరిపోదని, సామాజిక పరిస్థితులపై అవగాహన కలిగి ఉంటూ సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం ఉన్న వారికే ఉత్తమ అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ దిశగా విద్యార్థుల్లో ప్రేరణను కలిగిస్తూ, భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని, వారి సేవలు సమాజానికి, దేశానికి ఉపయోగపడేలా చూడాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం సాంకేతిక విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నెలకొల్పుతోందని అన్నారు. కాగా, గత సంవత్సరం పదవ తరగతిలో మంచి ఫలితాలు వచ్చాయని, ఈసారి కూడా అదే స్ఫూర్తితో మరింత మెరుగైన ఉత్తీర్ణత నమోదయ్యేలా కృషి చేయాలని అన్నారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారి పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం, సృజనాత్మకత పెంపొందించడం ఎంతో అవసరమని అన్నారు. అయితే ప్రైవేట్ పాఠశాలల నుండి సైన్స్ ఫేర్, ఇన్ స్పైర్ కార్యక్రమాలలో విద్యార్థుల భాగస్వామ్యం గణనీయంగా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనల నిర్వహణతో పాటు, ఈ ప్రదర్శనలలో పాల్గొనే విద్యార్థులకు కూడా జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయి ఇన్ స్పైర్ కు ఎంపికైన 119 మంది విద్యార్థులకు ప్రభుత్వం తరపున ప్రోత్సాహక రూపంలో రూ. పది వేలు చొప్పున నిధులు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపర్చడంతో పాటు, ఇంటర్నెట్ వంటి అన్ని సదుపాయాలు అందుబాటులోకి తెచ్చామని అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. భగవద్గీత గ్రంథాన్ని మూడు నెలల వ్యవధిలో ఉర్దూలో అనువదించిన బోధన్ పట్టణానికి చెందిన ముస్లిం యువతి ఫాతిమాను ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డీఈఓ అశోక్, సైన్స్ ఫేర్ అధికారి గంగా కిషన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అయోధ్య రామ మందిరంపై కాషాయ పతాకం
## - ప్రధాని మోదీ, భగవత్ చేతుల మీదుగా ధ్వజారోహణం

మొదటిపేజీ తరువాయి..
తరంగాలు, డెస్క్, నవంబర్ 23 : రామజన్మభూమి ఆలయ నిర్మాణం పూర్తి కావడంతో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ ఇవాళ ఆలయ శిఖరంపై పవిత్ర కాషాయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ 'ధ్వజారోహణ్ ఉత్సవ్' కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా పాల్గొన్నారు. ఈ వేడుకతో ఆలయ నిర్మాణ ప్రక్రియ సంపూర్ణమైంది. ఆలయం కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ జెండా 22 అడుగుల పొడవు, 11 అడుగుల వెడల్పు ఉంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన ఒక పారాచ్యూట్ నిపుణుడు దీన్ని తయారు చేశారు. సుమారు 2 నుంచి 3 కిలోల బరువుండే ఈ జెండా, ఎత్తైన ప్రదేశాల్లో బలమైన గాలులను సైతం తట్టుకునేలా రూపొందించబడింది. శ్రీరాముడి సూర్యవంశ వారసత్వానికి ప్రతీకగా సూర్యుడి చిహ్నంతో పాటు ఓం, కోవిదార వృక్షం గుర్తులు ఈ జెండాపై ఉన్నాయి. అంతకుముందు ప్రధాని మోదీ, భగవత్ వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీరామ దర్బార్ గర్భగృహంలో శ్రీరామ లల్లాకు ప్రత్యేక పూజలు చేశారు. అయోధ్యకు చేరుకున్న ప్రధానికి ఘన స్వాగతం లభించింది. సాకేత్ కాలేజీ హెలిప్యాడ్ వద్ద సీఎం యోగి ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ప్రధాని రోడ్‌షోలో పాల్గొని ఆలయ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని ఆలయ ప్రాంగణంలోని సప్త మందిరాలను కూడా సందర్శించారు. మహర్షి వశిష్ఠ, విశ్వామిత్ర, అగస్త్య, వాల్మీకి, అహల్య, నిషాదరాజ గుహ, మాతా శబరిలకు అంకితం చేసిన ఈ ఆలయాల్లో ప్రార్థనలు చేశారు. అనంతరం శేషావతార్, మాతా అన్నపూర్ణ మందిరాల్లోనూ పూజలు నిర్వహించారు. ఈ పతాకం కేవలం మతపరమైన భక్తికి మాత్రమే కాకుండా భారతదేశ సనాతన సంస్కృతీ సంప్రదాయాలకు చిహ్నమని నేతలు పేర్కొన్నారు.



# తెలంగాణ పంచాయతీ ఎన్నికలు
## - బండి సంజయ్ బంపర్ ఆఫర్

మొదటిపేజీ తరువాయి..
ప్రకటించిన వెంటనే బండి సంజయ్ ఈ ఆఫర్ ప్రకటించడం గమనార్హం. "మీ గ్రామంలో బీజేపీ బలపరిచిన సర్పంచ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే, ఎలాంటి జాప్యం లేకుండా, సాకులు చెప్పకుండా ఆ గ్రామానికి నేరుగా రూ.10 లక్షల నిధులు మంజూరు చేస్తా" అని బండి సంజయ్ 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. ఒక పార్లమెంట్ సభ్యుడిగా తన వద్ద ఎంపీ నిధులు అందుబాటులో ఉన్నాయని, ఇప్పటికే సీఎస్ఆర్ నిధుల ద్వారా కోట్లాది రూపాయలు తీసుకొచ్చి విద్య, వైద్య రంగాల్లో ఖర్చు చేశామని గుర్తుచేశారు. కేంద్ర మంత్రిగా మరిన్ని నిధులు తెచ్చి పంచాయతీల అభివృద్ధికి పాటుపడతానని ఆయన వివరించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వాలపై బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఏకగ్రీవ పంచాయతీలకు రూ.5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చిందని, ఆ మాటలు నమ్మి కరీంనగర్ పరిధిలో 70 గ్రామాలు బీఆర్ఎస్ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నాయని అన్నారు. ఐదేళ్లు గడిచినా కేసీఆర్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ కూడా ఇలాంటి హామీలిచ్చి ప్రజలను మోసం చేసిందని, ఆ రెండు పార్టీల మాటలు నమ్మవద్దని ప్రజలను కోరారు. పొరపాటున కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్ మద్దతుదారులు గెలిస్తే కొత్త నిధులు రావని, కేంద్రం నుంచి వచ్చే నిధులు కూడా పక్కదారి పట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాగా, రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం, తెలంగాణలో 12,728 సర్పంచ్, 1,12,242 వార్డు సభ్యుల పదవులకు డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు విడతలుగా ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుముదిని తెలిపారు. ఈ ఎన్నికల్లో 1.66 కోట్ల మంది గ్రామీణ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.



# రేవంత్ రెడ్డి ఒక్క దెబ్బతో అదానీ, అంబానీని దాటి పోవాలనుకుంటున్నారు : కేటీఆర్

మొదటిపేజీ తరువాయి.. వాడలు ఏర్పడ్డాయని ఆయన గుర్తుచేశారు. ప్రజల భూములను తీసుకుని ప్రభుత్వాలు పరిశ్రమలకు ఇచ్చాయని, నగరం విస్తరించడంతో పరిశ్రమలు నగరం మధ్యలోకి వచ్చాయని తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాలుష్యం లేని పరిశ్రమలు లేదా కంపెనీల ఏర్పాటుకు గ్రిడ్ పాలసీని తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న భూదందాపై విద్యార్థి నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. పారిశ్రామిక వాడల భూములను విక్రయించి రూ.4 లక్షల కోట్లకు పైగా కుంభకోణం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. 9,292 ఎకరాల భూమిని ధారాదత్తం చేసేందుకు రేవంత్ రెడ్డి సోదరులు, అనుయాయులు ఒప్పందాలు చేసుకున్నారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత తెలంగాణ ప్రజలదేనని, ముఖ్యంగా విద్యార్థులు ఈ దిశగా దృష్టి సారించాలని అన్నారు. విద్య, ఉపాధి, కాంట్రాక్టులు, రాజకీయాల్లో 42 శాతం కోటా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ముస్లింలందరికీ న్యాయం జరుగుతుందా? అని ప్రశ్నించారు. తెలంగాణపై బీఆర్ఎస్ పార్టీకి ఉన్న ప్రేమ ఏ పార్టీకి ఉండదని అన్నారు. తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన ఉద్ఘాటించారు.

# పండుగ వాతావరణంలో వడ్డీ లేని రుణాల పంపిణీ

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి
- విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం

తరంగాలు, ఆర్మూర్, నవంబర్ 25 : జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో మంగళవారం స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అన్ని సెగ్మెంట్లలో ఏకకాలంలో పండుగ వాతావరణంలో జరిగేలా విస్తృత ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం సచివాలయం నుండి మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీ.ఈ.ఓ దివ్య దేవరాజన్ తదితరులతో కలిసి ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ నెల 25వ తేదీన (మంగళవారం) అన్ని సెగ్మెంట్లలో వడ్డీ లేని రుణాల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీ.సీ అనంతరం కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఐ.కే.పీ ఏపీఎంలు, సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్సు నిర్వహించి, వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా ఏర్పాట్లు చేయాలని, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఇతర ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని వారికి ముందుగానే సమాచారం అందించాలని సూచించారు. జిల్లాలోని ఆయా నియోజకవర్గాలలో గల 21,996 స్వయం సహాయక సంఘాలకు రూ. 23.26 కోట్లు వడ్డీ లేని రుణాల కింద పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను కార్యోన్ముఖులను చేశారు. నియోజకవర్గ స్థాయిలో చేపట్టే ఈ కార్యక్రమంలో మండల, గ్రామ మహిళా సమాఖ్యల ప్రతినిధులు అందరూ హాజరయ్యేలా చూడాలన్నారు. కాగా, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరాల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం మధ్యాహ్నం నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఐ.కె.పీ అధికారులను ఆదేశించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు వారి ఇంటి వద్దకు వెళ్లి తెలంగాణ సంప్రదాయాన్ని అనుసరిస్తూ గౌరవప్రదమైన రీతిలో ఇందిరమ్మ మహిళా శక్తి చీరలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాన్ని నిశిత పర్యవేక్షణ జరుపుతున్నామని, నిర్లక్ష్యానికి తావివ్వకుండా గడువులోపు అర్హులైన అందరికి ఇందిరమ్మ చీరల పంపిణీ పూర్తయ్యేలా కృషి చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీ.ఆర్.డీ.ఓ సాయాగౌడ్, ఐ.కె.పీ అధికారులు, జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.







# గంట పెద్ద వీరయ్య కుటుంబానికి సమ్మి గౌడ్ చిలువేరు పరామర్శ

**- అనంతరం మృతుని కుటుంబానికి 1 క్వింటా బియ్యం మరియు రూ.5 వేలు ఆర్థిక సాయం**





అనంతరం మృతుని కుటుంబానికి 1 క్వింటా బియ్యం మరియు రూ.5 వేలు ఆర్థిక సాయంమండలం తమ్మడపల్లి (జి) గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయపర్తి చంద్రయ్య మరణించగా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆయన పార్థివా దేహానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ప[illegible]మర్శించి ప్ర[illegible]ఢ సానుభూతి తెలియజేశారు. చంద్రయ్య మరణం గ్రామ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి చంద్రయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఎమ్మెల్యేవెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, మోహన్ రావు, కృష్ణమూర్తి, మారాపెల్లి ప్రభాకర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన డీసీసీ అధ్యక్షురాలు కలిసిన చిట్ల రవి..

కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్ 25, తరంగాలు : నూతన మహబూబాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు గా నియమితులైన భూక్య ఉమా మురళి నాయక్ కలిసిన కేసముద్రం విలేజ్ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.




## చెర్లపాలెంలో యాదవ కమిటీ హాల్ నిర్మాణం

- **యాదవుల కల నెరవేరుస్తున్న అనుమాండ్ల మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్**
- **ట్రస్ట్ అధినేత ఏఎంసి చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి**




తొర్రూరు నవంబర్ 25 తరంగాలు : తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామ యాదవ కులస్తుల అకాంక్షగా నిలిచిన యాదవ కమిటీ హాల్ నిర్మాణానికి మంగళవారం భూమిపూజ వేడుక ఘనంగా జరిగింది. గ్రామ యాదవ పెద్దలు, యువకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ యాదవ నాయకుల పిలుపు మేరకు అనుమాండ్ల మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్ పర్సన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డికి ఘనస్వాగతం పలికి, పూలదండలతో సత్కరించారు. ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న మా సమాజ అభివృద్ధి కల నేడు సాకారం అవుతుండటం తనందరికీ గర్వకారణమని నాయకులు పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన అనుమాండ్ల మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, తొర్రూరు ఎఎంసి చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ...మా తాతగారి పేరు మీద, నేను పుట్టి పెరిగిన గ్రామానికి సేవ చేసే అవకాశం రావటం నా అదృష్టం అని చెర్లపాలెం గ్రామ అభివృద్ధికి ఎప్పుడైనా అవసరమైతే ముందుండి పనిచేస్తాను అని తెలిపారు. యాదవ సమాజ స్థిరాభివృద్ధికి ఈ కమిటీ హాల్ ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాద్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, మండల నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అనుమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, మహేందర్, ఇండిరమ్మ కమిటీ అధ్యక్షులు బీరెల్లి మహేందర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, కొత్త శ్రీధర్ రెడ్డి, దేవరకొండ శ్రీనివాస్, చిట్టి మల్ల మహేష్, హనుమాన్ల ప్రవీణ్ రెడ్డి, ఎద్దు మహేష్ యాదవ్,మాజీ వార్డు సభ్యులు గజ్జి యాకయ్య, వెంకన్న, రామచంద్రు, సింగారపు యాకన్న, వీరస్వామి, కిరణ్ రెడ్డి, రూపురెడ్డి, బుచ్చిరెడ్డి పాటు శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు గజ్జి దర్గయ్య, మాజీ అధ్యక్షుడు గజ్జి మల్లయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.




# తల్లి-బిడ్డ ప్రాణాలను కాపాడిన మలక్ పేట యశోదా వైద్యబృందం

**- అత్యంత ప్రమాదకరమైన ప్లాసెంటా అక్రెటా కేసులో అరుదైన శస్త్రచికిత్స**

నల్గొండ ఆర్సీ, నవంబర్ 25, తరంగాలు : నల్గొండ పట్టణములోని మనోరమ హోటల్లో యశోద హాస్పిటల్ సిబ్బంది మీడియా సమావేశం నిర్వహించారు. గర్భధారణలో కనిపించే అత్యంత అత్యవసర పరిస్థితుల్లో ప్లాసెంటా అక్రెటా చాలా తీవ్రమైనది. ఈ పరిస్థితిలో ప్లాసెంటా గర్భాశయం లోపలికి బలంగా అతుక్కుపోతుంది. డెలివరీ సమయంలో తీవ్రమైన రక్తస్రావం జరిగి తక్షణ సహాయం అందకపోతే తల్లి ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది. ప్లాసెంటా ప్రీవియాతో కలిసి ఉండటం, ముందు సిజేరియన్, ఇలాంటి సందర్భాల్లో మేము సాధారణంగా వేగంగా సిజేరియన్ హిస్టరెక్టమీ చేస్తాం. కానీ ఈ కేసులో ఫ్రోజెన్ పెల్విస్ కడుపులో టిబి కారణంగా ఏర్పడిన తీవ్రమైన అతుకులు ఉండటం వల్ల శస్త్రచికిత్స సవాలుగా మారింది. ఇలాంటి ప్రమాదకరమైన స్థితిలో ఉన్న కేసుల్లో సకాలంలో సరైన వైద్యాన్ని అందించి తల్లి, బిడ్డ ప్రాణాలను కాపాడేందుకు అనుభవజ్ఞులైన గైనకాలజీ, యూరాలజీ, అనస్థీషియా వైద్యులు, ముందస్తు ప్రణాళిక, అత్యాధునిక శస్త్రచికిత్సా సదుపాయాలు అవసరం. అలాంటి హై-రిస్క్ కేసులో మలక్‌పేట్ యశోదా ఆసుపత్రి వైద్య బృందం విజయవంతంగా సకాలంలో సరైన, అత్యంత క్లిష్టతరమైన శస్త్రచికిత్స చేసి తల్లి-బిడ్డల ప్రాణాలను కాపాడింది. ఉర్మిళ 37 సంవత్సరాలు, 34 వారాలు, 3 రోజులు గర్భిణి, ఐ వి ఎఫ్ ద్వారా గర్భం, ప్లాసెంటా ప్రీవియా, ప్లాసెంటా అక్రెటా, ప్రీ-గెస్టేషనల్ డయాబెటిస్, హైపోథైరాయిడిజం, గర్భధారణ సమయంలో హైపర్‌టెన్షన్ వంటి సమస్యలతో యశోదా ఆసుపత్రికి వచ్చారు. అంతకు ముందు ఓసారి సిజేరియన్ జరగడం, కడుపులో గతంలో టిబి ఉన్న చరిత్ర ఉన్నందువల్ల ఆమెకు తీవ్రమైన జననావయవ ద్వారం చాలా బిర్రబిగుసుకుపోయి, కొయ్యబారిపోయి ఉందని స్కాన్ మరియు ఎం ఆర్ ఐ లో తేలింది. సురక్షిత ప్రసవం కోసం రోగి బంధువులు ఆమెను మలక్ పేట్ యశోదా ఆసుపత్రిలో చేర్చారు. శస్త్ర




చికిత్స తర్వాత నిరంతర క్రిటికల్ కేర్ సపోర్ట్ తర్వాత రోగిని వార్డుకు మార్చి, మూడవ రోజున డిశ్చార్జ్ చేశారు. ఉర్మిళ గారి ఆరోగ్యం ప్రస్తుతం స్థిరంగా ఉంది. ఆమె నడిచే స్థితిలో ఉంది, బిడ్డ ఆరోగ్యం కూడా బాగుంది. శస్త్రచికిత్స చేసిన తర్వాత ఎలాంటి సమస్యలూ లేవని డాక్టర్ లేపాక్షి దాసరి, గైనకాలజిస్ట్ అండ్ లెప్రొస్కోపిక్ / రోబోటిక్ సర్జన్ తెలిపారు.అత్యాధునిక ప్రసూతి అత్యవసర వైద్య సేవలు, ఐ సి యు ఇంటర్వెన్షనల్ సర్జరీ టీముల సేవలు, నిపుణులైన వైద్య బృందాలు యశోదా ఆసుపత్రి శాఖలన్నింటిలోనూ 24 గంటలూ అందుబాటులో ఉన్నాయని, నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు, వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని మలక్ పేట యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఏ. వాసు కిరణ్ రెడ్డి, 9705771230/9949998378: సంప్రదించవలసిందిగా కోరారు.

# రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- **తెలంగాణ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వ లక్ష్మీ నర్సయ్య**
- **బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి అధ్యక్షతన " మహా రైతు దీక్ష "**

హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 25, తరంగాలు : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వ లక్ష్మీ నర్సయ్య డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను మరియు వరంగల్ రైతు డిక్లరేషన్‌ను విస్మరించిందని నిరసిస్తూ, వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ, బాలసముద్రంలోని ఏకశిలా పార్క్ వద్ద భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఆధ్వర్యంలో బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి అధ్యక్షతన మహా రైతు దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వ లక్ష్మీ నర్సయ్య హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు రైతులకు ఎన్నో మాయమాటలు చెప్పి, తీరా అధికారంలోకి వచ్చాక వారి సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. వరంగల్ రైతు డిక్లరేషన్ అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, అన్నదాతలను నట్టేట ముంచిందని మండిపడ్డారు. ఇప్పటికీ రుణమాఫీ కాని అర్హులైన రైతులందరికీ వెంటనే రూ. 2 లక్షల రుణమాఫీని ఏకకాలంలో చెల్లించాలన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా, ఎకరాకు రూ. 15,000 చొప్పున రైతు భరోసా డబ్బులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని, కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన 'వరంగల్ రైతు డిక్లరేషన్'ను తక్షణమే అమలు చేయాలి. రాష్ట్రంలో 'ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన' (పీఎంఎఫ్బీవై)ను వెంటనే అమలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. రైతులకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ డబ్బులను వెంటనే చెల్లించాలన్నారు. అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 30,000 చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులకు న్యాయం చేయకపోతే, రైతుల పక్షాన బిజెపి పోరాటాన్ని మరింత ఉ ధృతం చేస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ డా. రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే ద[illegible]ర్మారావు, [illegible] [illegible]ంపీ సీతారాం నాయక్, నాయకులు శ్రీమతి రావు పద్మ రెడ్డి, డా. కాళి ప్రసాద్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్, కార్పొరేటర్ చాడ స్వాతి శ్రీనివాస్ రెడ్డి, గోలి మధుసూదన్ రెడ్డి, ముల్లాడి తిరుపతి రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, దొంతి దేవేందర్ రెడ్డి, గుజ్జ సత్యనారాయణ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా,ఇతర నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# వరంగల్ రైతు డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

**- బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు**

వరంగల్ ప్రతినిధి, నవంబర్ 25,తరంగాలు : వరంగల్ రైతు డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. మంగళవారం హన్మకొండ బాల సముద్రం ఏకశిలా పార్కు వద్ద భారతీ-య జనతా పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన మహా రైతు దీక్ష కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొన్నారు. ఈ దీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బసవ లక్ష్మీ నరసయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే చెయ్యాలన్నారు.



ఎకరాకు 15000 రూపాయల చొప్పున రైతు భరోసా డబ్బులు వెంటనే రైతులకు చెల్లించాలి.ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన రాష్ట్రంలో అమలు చేయాలి. రైతులకు క్వింటాల్ కు రూ.500 బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలి.



అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు ఎకరాకు 30,000 రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్ష కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్ మోహన్ రెడ్డి, జాతీయ కౌన్సిల్ మెంబర్ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యులు అజ్మీర సీతారాం నాయక్, మాజీ మేయర్ టి. రాజేశ్వర రావు, జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, గంటా రవికుమార్, మహేష్ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి, రాష్ట్ర నాయకులు రావు పద్మారెడ్డి, డాక్టర్ కాళీ ప్రసాదరావు,చాడ శ్రీనివాసరెడ్డి, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా,వన్నాల వెంకటరమణ, కిసాన్ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు మరియు రాష్ట్ర, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, కిసాన్ మోర్చా నాయకులు, రైతు సంఘాలు పాల్గొన్నారు.

# పేదలకు సేవ చేయడమే మనందరి లక్ష్యం

- జల సంరక్షణలో జాతీయ సాయిలో అవార్డు రావడం అభినదనీయం
- ప్రభుత్వ అస్పత్రులలో నార్మల్ డిలివరీలను పెంచాలి
- ఆ దిశగా మహిళలను వైద్యులు ప్రోత్సహించాలి
- ప్రభుత్వ పాఠశాలలలో మెరుగైన వసతులు కల్పించాలి
- జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది
- వరంగల్ ఎంపీ,దిశా కమిటీ చైర్మన్ డా. కడియం కావ్య





వరంగల్ ప్రతినిధి, నవంబర్ 25, తరంగాలు : మనందరి ప్రధాన కర్తవ్యం పేద ప్రజలకు సేవ చేయడమేనని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, దిశ కమిటీ చైర్మన్ డాక్టర్ కడియం కావ్య అన్నారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ లో జరిగిన 'దిశా' (జిల్లా అభివృద్ధి సహకార మరియు మానిటరింగ్ కమిటీ) సమావేశంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ పాల్గొన్నారు. ముందుగా జల సంరక్షణ కై వివిధ చర్యలని చేపట్టి కేంద్రం నుండి జిల్లా కి జల పురస్కారం వచ్చేలా కృషి చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ని ఎంపీ, శాసనసభ్యులు అభినందించారు. అనంతరం జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ, విద్య, వైద్యం, ఆరోగ్యం, జాతీయ రహదారుల విభాగం, రోడ్ల భవనాలు, తదితర శాఖల ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పురోగతి ని క్షుణ్ణంగా సమీక్షించారు. కేంద్రం పరిధిలోని పలు శాఖల పనితీరుపై చర్చించారు. కొత్తగా చేపట్టాల్సిన పనులపై దిశా నిర్దేశం చేశారు.

**అనంతరం ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ..**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు. ముఖ్యంగా వైద్య శాఖ అధికారుల పని తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో సాధారణ డిలీవరీలు ఎందుకు జరగడం లేదని సంబంధిత శాఖ అధికారులను ప్రశ్నించారు. గ్రామాలలో మహిళా గర్భధారణ జరిగినప్పటి నుండి ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పర్యవేక్షణ చేస్తున్నప్పటికి డిలివరీ సమయానికి ఆపరేషన్ ఎందుకు చేయాల్సి వస్తుందని అన్నారు. సాధారణ డిలివరీలు పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా యంత్రాంగం కృషి తో నేడు అన్ని అంశాల్లో కేంద్ర, రాష్ట్ర స్థాయి లో దూసుకు పోతోందన్నారు. నిరుపేద లకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాల ఫలాలు ప్రతీ గడప కి అందేలా అన్ని శాఖ ల అధికారులు నిరంతరం కృషి చేయాలన్నారు.

**స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ...**

జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తగ్గించిన ఉపాధి హామీ పని దినాలుపెంచే విధంగా కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని సూచించారు. అలాగే మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా మండలానికి ఒక సోలార్ ప్లాంట్ జిల్లాలోని 12మండలాలలో ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలోని ప్రతీ గ్రామంలో స్వయం సహాయక సంఘాలలోని కనీసం ఒక్కరికి రెండు గేదెలు లేదా నాలుగు ఆవులు పంపిణి చేయాలని... దీని ద్వారా పాల ఉత్పత్తి పెరుగుతుందని అన్నారు. జనగామ జిల్లా పాల ఉత్పత్తికి అనువైన వాతావరణం ఉంటుందని తెలిపారు. మండల సమాఖ్యల ద్వారా పిండి వంటల కేంద్రాలను ప్రారంభించాలని సూచించారు. దింతో మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్ని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లాలో విద్యాశాఖను బలోపేతం చేసేందుకు చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరించారు. దిక్సూచి అనే కార్యక్రమాన్ని చేపట్టి.. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. కేవలం విద్యలోనే కాక.. క్రీడల్లో, సాంకేతిక పరిజ్ఞానం భవిష్యత్ లో వారి కేరిర్ కి అవసరమయ్యే ప్రధాన అంశాల్లో ప్రతిరోజు దిక్సూచి అనే పిరియడ్ ద్వారా వారికి శిక్షణను అందిస్తున్నామన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ లో మెలుకువల పైన నెల రోజుల పాటు టీచర్ లకు ఆన్లైన్ లో శిక్షణ ఇప్పిస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకై.. హెల్త్ కార్డులను అందించి... స్పెషల్ డ్రైవ్ ద్వారా మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి అన్ని టెస్టుల నిర్వహించి విద్యార్థుల ఆరోగ్యం పై వారి తల్లిదండ్రులకు ఒక భరోసా ఇస్తున్నామన్నారు. రక్త హీనత ని అరికట్టెందుకు టీచర్ల ముందే పిల్లలుఅనేమియా టాబ్లెట్ వేసుకునేలా తగు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

ఈసారి పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో రాష్ట్ర స్థాయి లో జిల్లాను మొదటి స్థానం లో నిలబెట్టేందుకు ప్రత్యేక కార్యచరణతో ముందుకెళ్తు న్నామన్నారు. ఈ సమావేశం లో డిఆర్డీవో వసంత, దిశా కమిటీ సభ్యులు మాధవి, వెంకటేష్, వివిధ శాఖ లకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించాలి







తొర్రూర్ నవంబర్ 25 తరంగాలు: మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో బీసీలకు 42% రిజర్వేషన్ కేటాయించాలని బీసీ జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక విశ్రాంతి భవనం నుండి గాంధీ చౌరస్తా మీదిగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం కార్యదర్శి డాక్టర్ కురపాటి రమేష్,వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ చందా మల్లయ్య, ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ కె వీరస్వామి, జిల్లా కోఆర్డినేటర్ మండల శ్రీరాములు సంయుక్తంగా మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను చేసి 9వ షెడ్యూల్లో చేర్చిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తూ లేనియెడల రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీల అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి ఢిల్లీకి వెళ్లి రాబోయే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టే విధంగా ఉద్యమాలను చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రాంపాక సుధాకర్,అనపురం వెంకన్న,చీకటి రమేష్,సముదాల సోమయ,పొదునూరి సధాకర్, కస్తూరి పులేంధర్,కొత్తూరి రమేష్,కుమాస్వామి, బేరిషెట్టి అల్లా బాబు,పుప్పాల ముధీకాకర్,దోనికి అయిలయ్య,చిట్యాల శంకర్,కొండీ మాకయ్య,బావి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వ్యాయామ ఉపాధ్యాయుల దినోత్సవం



మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్ 25, తరంగాలు : మహబూబాబాద్ జిల్లా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గండు మురళి గారి ఆధ్వర్యంలో, మంగళవారం జిల్లా కేంద్రంలో వ్యాయామ ఉపాధ్యాయుల దినోత్సవంను పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ అభివృద్ధికి కీలక పాత్ర పోషించిన, "ఫాదర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్" గా పేరుగాంచిన హ్యారీ క్రో బక్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. శారీరక విద్య ప్రతి విద్యార్థి సమగ్ర అభివృద్ధికి ఎంత ముఖ్యమో ఈ కార్యక్రమంలో నేతలు వివరించారు. అధ్యక్షుడు గండు మురళి మాట్లాడుతూ శారీరక విద్య కేవలం క్రీడలకే పరిమితం కాదని,విద్యార్థుల్లో క్రమశిక్షణ, ధైర్యం, నాయకత్వ లక్షణాలు, ఆరోగ్యకరమైన జీవన విధానం పెంపొందించడంలో ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, ప్రభుత్వ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల్లో వ్యాయామ ఉపాధ్యాయుల స్థాయి పెరగాలని కోరారు. అలాగే వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యలపై అసోసియేషన్ తరపున త్వరలోనే జిల్లా స్థాయిలో ప్రతిపాదనలు సమర్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రఘు, వినోద్, అశోక్, అలాగే అసోసియేషన్ సభ్యులు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాల్గొన్న ఉపాధ్యాయులు కూడా తమ అనుభవాలను పంచుకుంటూ పాఠశాలల్లో శారీరక విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం, క్రీడా సదుపాయాల మెరుగుదల,విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపు వంటి అంశాలను ప్రస్తావించారు. కార్యక్రమం ముగింపులో జాతీయ గీతంతో కార్యక్రమాన్ని ముగించారు.

# సైన్స్‌పై ఆసక్తిని పెంచడానికి చెకుముకి పోటీలు

- మండల స్థాయి చెకుముకి పోటీలలో అల్ఫోర్స్ హై స్కూల్ (సిబిఎస్ఇ) విద్యార్థులకు ప్రథమ స్థానం
- విద్యార్థులను అభినందించిన మండల విద్యాధికారి ఎం. శ్రీధర్



వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 25, తరంగాలు : విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు సైన్స్‌పై ఆసక్తిని పెంచడానికి చెకుముకి సైన్స్ పోటీలు దోహదం చేస్తాయని మండల విద్యాధికారి ఎం. శ్రీధర్ అన్నారు. అల్ఫోర్స్ హై స్కూల్లో కు పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ఇటీవల కాలంలో నిర్వహించినటువంటి మండల స్థాయి చెకుముకి పోటీలలో ప్రథమ స్థానం కైవసం చేసుకోవడం పట్ల మండల విద్యాధికారి హర్షం వ్యక్తం చేశారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు ఎండి.వాక్సుద్దీన్, 10వ తరగతి, ఎస్.హృతికేష్, పదో తరగతి మరియు ఏ.అన్వేష్, 8వ తరగతి అత్యుత్తమ ప్రదర్శన కనబరచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనరని వ్యక్తం చేశారు. జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభను కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత అర్హత సాధించాలని ఆకాంక్షించారు. సైన్స్ లోని విషయాలను చాలా సమగ్రంగా మరియు విశ్లేషణాత్మకంగా తెలుసుకోవడం వలన నూతన ఆవిష్కరణలకు ఆస్కారం ఉంటుందని,వివిధ పోటీ పరీక్షలలో రాణించడమే కాకుండా ఘనవిజయం సాధించడం తధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు

**- ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ బాధ్యులు కే.కిషోర్ బాబు**



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్ 25, తరంగాలు : మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల యందు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ బాధ్యులు కే.కిషోర్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రణాళిక బద్దంగా, లక్ష్యంతో చదివినప్పుడు మాత్రమే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని పేర్కొన్నారు. పదో తరగతి తర్వాత తమ ఇష్టప్రకారం కోర్సులను ఎంపిక చేసుకోవాలని, కోర్స్ గురించి ముందుగా పూర్తిగా క్షుణ్ణంగా తెలుసుకోవాలని సూచించారు. కాగా పిల్లలకి సైకోమెట్రీ పరీక్షను కూడా నిర్వహించినారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడం, వారికి తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆర్. ఏకాంబరం, తండా సదానందం, ఎం . యాకాంబరం, వి నాగేందర్, రాగి బిక్షపతి, జి నాగరాజు, మార్గం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

- ఆంగ్ల భాషలో విద్యార్థులు మెరుగ్గా ఉండాలి
- దర్గా కాజీపేట జాగీర్, అయోధ్య పురం లోని ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 25, తరంగాలు : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా దర్గా కాజీపేట జాగీరు ప్రభుత్వ ప్రాథమిక ఇంగ్లీష్ మీడియం పాఠశాలలతో పాటు అయోధ్య పురంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కాజీపేట జాగీర్ ప్రాథమిక పాఠశాలలో మూడు, నాలుగో తరగతులను కలెక్టర్ సందర్శించారు. నాలుగో తరగతిలో ఉపాధ్యాయురాలు ఆంగ్లంలో పాఠ్యాంశం చెబుతుండగా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో పాఠ్యాంశాన్ని చదివించారు. తెలుగు ఆంగ్ల మాధ్యమ పాఠ్యపుస్తకాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మూడో తరగతిని కలెక్టర్ సందర్శించి గణిత సబ్జెక్టును బోధిస్తుండగా కలెక్టర్ విద్యార్థులను గణితానికి సంబంధించిన ప్రశ్నలను వేయగా విద్యార్థులు సమాధానం ఇచ్చారు. ఉపాధ్యాయురాలు బ్లాక్ బోర్డుపై కూడికలు, తీసివేతల లెక్కలను రాయగా విద్యార్థులు సమాధానాలను రాశారు. ఆంగ్లంలో పఠనం చేసిన విద్యార్థులను, లెక్కలను రాసిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. అయోధ్య పురం లోని పాఠశాలలో తరగతులను కలెక్టర్ పరిశీలించి ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారని, అందరికీ పాఠ్యపుస్తకాలు ఇచ్చారా అని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్ను తనిఖీ చేశారు. వంట గదిలోని సరుకులను పరిశీలించి, విద్యార్థులకు వండిన భోజన పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడే విధంగా, రాసే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి విద్యార్థి పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆంగ్ల భాష లో మెరుగ్గా ఉండేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. చదువుల్లో వెనుకబడిన విద్యార్థులను ముందు కూర్చోబెట్టాలని సూచించారు. విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడడం, చదవడం, రాయడం వచ్చే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ మన్మోహన్, ఎంఈవో మనోజ్ కుమార్, తహసీల్దార్ భావ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- టీబీ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 25, తరంగాలు : ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ న్యూ శాయంపేటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపీ నమోదు, ఫార్మసీ, ఆరోగ్య మహిళా రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎంత జనాభా ఉంటుంది, టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ఎలా నిర్వహిస్తున్నారు, స్క్రీనింగ్ ఎంత మందికి చేశారు. ఇంకా ఎంత మందికి చేయించాల్సి ఉంది, ఎక్స్ రే పరీక్షలు, శాంపిల్స్ ఎంత మందికి చేయించారు, టెస్టు లు చేస్తున్నారా అని కలెక్టర్ అడుగగా వాటి వైద్యులు, సిబ్బంది వివరాలను తెలియజేశారు. ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్, స్టోర్ రూమ్, థియేటర్, ఫిమేల్ వార్డు, ఫార్మసీ గదులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం లో భవనం పునరుద్దరణ పనులను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా క్లినిక్ ఎలా నిర్వహిస్తున్నారనే వివరాలు వైద్య సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ టీబీ నియంత్రణకు వైద్యులు, సిబ్బంది పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో టెస్టు లు, ఇతర పరీక్షలను నిర్వహించి వారికి సరైన మందులు, పౌష్టిక ఆహారం, ఆరోగ్య జాగ్రత్తలు పాటించి కోలుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా వైద్య సేవల నిమిత్తం అక్కడికి వచ్చిన మహిళలతో కలెక్టర్ మాట్లాడి వైద్య సదుపాయాలు ఎలా ఉంటున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండి వైద్యసేవలందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, న్యూ శాయంపేట పట్టణ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక, కాజీపేట తహసిల్దార్ భావ్ సింగ్, ఇతర వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.





# యువత ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 25,తరంగాలు : యువతకు ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, ఇటువంటి అవకాశాలను అందిపుచ్చుకొని యువత ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం హన్మకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, ఐనవోలు మండల పరిధిలోని ఎస్సి కార్పొరేషన్ లబ్ధిదారులకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు చెక్కులను పంపిణి చేశారు. లబ్ధిదారులైన ఆకులపెల్లి బిక్షపతి, బుంగ రాజశేఖర్, కంజర్ల మల్లయ్యలకు ఎస్సి కార్పొరేషన్ నుంచి ఒక్కొక్కరికి 50 వేల చొప్పున 1,50,000 రూపాయలు చెక్కలను అందజేస్తూ,స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ చిన్న తరహా పరిశ్రమలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటివని, యువకులు, పేదవర్గాలు స్వయం ఉపాధి ద్వారా ఎదగాలన్నారు. ప్రతి లబ్ధిదారుడు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు.



అలాగే భవిష్యత్తులో మరింత మందికి ప్రయోజనం చేకూరేలా పథకాలను గ్రామస్థాయిలో విస్తరించే దిశగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోలెపల్లి బుచ్చిరెడ్డి, కట్కూరి స్వామి, ఎంపీవో రఘుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ కాంగ్రెస్ నాయకులు

మేడిపల్లి మండలం, నవంబర్ 25, (ప్రజావాణి ప్రతినిధి) : మండల కేంద్రంలోనీ కొండాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి నాయకత్వంలో మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం లో భాగంగా మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేసిన గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కెం జలంధర్ గౌడ్



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

మహిళా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నది అని.. ఆడబిడ్డలకు ప్రజా ప్రభుత్వం సారె మహిళా సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది అని ప్రజా ప్రభుత్వానికి మహిళాలోకం నీరాజనాలు పలుకుతుంది అని ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొకటిగా అన్ని నెరవేర్చిన ప్రజా ప్రభుత్వం.. మహిళా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ ఇసాక్, గ్రామ కాంగ్రెస్ నాయకులు ముస్కేమ్ క్రాంతి కుమార్ గౌడ్, చిట్యాల రాజేష్, డప్పు ప్రేమ్ సాగర్, ఎదూలాపురం వేణు, సుధాబోయిన రాజేష్, ముస్కేమ్ నాగరాజు, కుంట నారాయణ ,ముస్కెం నారాయణ, కుంట శంకర్, మాజీ ఉప సర్పంచ్ జంగిలి విజయ నరేష్, జంగిల్ స్వప్న, కారోబర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..



# ఇల్లంద ఊర చెరువు కట్టను పరిశీలించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 25,తరంగాలు : వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ చెరువు కట్ట బుంగ పడిన విషయంపై వెంటనే స్పందించి, ఘటన స్థలానికి చేరుకుని సంబంధిత అధికారులతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పరిశీలించారు.ఈ సందర్భంగా పరిస్థితిని జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవికి టెలిఫోన్ ద్వారా వివరించి, కట్ట మరమ్మత్తు పనులను తక్షణమే ప్రారంభించేలా ఆదేశాలు జారీ చేశారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా తగినచర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలకు సూచించారు. చెరువు కట్టను శాశ్వతంగా బలపరిచే విధంగా పనులు చేయించే దిశగా కృషి చేస్తానని ఎమ్మెల్యే గారు గ్రామ పెద్దలు, గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ, ఇకపై ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చెరువు కట్టను పూర్తిగా బలోపేతం చేసి శాశ్వత పరిష్కారం అందిస్తానని ఎమ్మెల్యే నాగరాజు భరోసా ఇచ్చారు.అనంతరం మార్గమధ్యలో వెళుతూ ఒక వృద్ధ రైతు మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వరి పొలంలో వాటిలను సేకరిస్తుండగా ఆ రైతుతో మాట్లాడి ఆర్థిక సాయం అందిందా లేదా అని అతనితో మాట్లాడి అతనికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్



కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుల్లా రవి, మహమ్మద్ చోటే వలీ,ఐనవోలు టెంపుల్ డైరెక్టర్ గుంటి కుమారస్వామి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య గౌడ్, నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# నూతన వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కు సన్మానం.

- వాసవి క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్



తొర్రూరు నవంబర్ 25 తరంగాలు : నూతన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 101 ఏ డిస్ట్రిక్ట్ గవర్నర్గా 2026 సంవత్సరమునకు నూతనంగా ఎన్నికైన గౌరవనీయులు వాసవియన్ మంచాల విజయ్ కుమార్ తొర్రూరుకు విచ్చేసిన సందర్భంగా సి ఎన్ కే ఇన్ఫ్రా డెవలపర్స్ కార్యాలయం లో క్లబ్ అధ్యక్షుడు చిదిరాల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో విజయకుమార్ ని శాలువా తో ఘనంగా సత్కరించడం అయినది. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరు గౌరీ శంకర్, వాసవి క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ గోపారపు రామ ఉపేందర్, వాసవి క్లబ్ ఆర్సి బిజ్జాల అనిల్ కుమార్ తొర్రూరు వాసవి క్లబ్ అధ్యక్షుడు శ్రీ చిదిరాల నవీన్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు, కోశాధికారి గోపారపు నిరంజన్ వాసవి క్లబ్ బాధ్యులు బిజ్జాల వెంకటరమణ , బోనగిరి వేణు మాధవ్ , మహంకాళి వెంకటేశ్వర్లు నూతన గవర్నర్ మంచాల విజయ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేసి అభినందనలు తెలిపారు. క్లబ్ ఉన్నతికి సేవా కార్యక్రమాలకు తాము సహకరిస్తామని గవర్నర్ కు తెలిపారు.

# రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

నర్సంపేట నవంబర్ 25 తరంగాలు : ఇటీవల వరసగా వచ్చిన తుఫాన్ల వల్ల తీవ్రంగా పంటలు నష్టపోయిన రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన నష్టపరిహారం వెంటనే చెల్లించాలని నర్సంపేట మండల బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి నామాల సత్యనారాయణ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మంగళవారం మండలంలోని మొంతా తుఫాన్ వల్ల నష్టపోయిన పంటలను మండల కమిటీ పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముంత తుఫాన్ వల్ల మండలంలోని అన్ని గ్రామాల్లో రైతులు వేసిన వరి మొక్కజొన్న పత్తి మిర్చి తదితర పంటలు విపరీతంగా నష్టపోయాయని అన్ని పంటలను ప్రభుత్వం వెంటనే సర్వే నిర్వహించి ఎకరాకు 25000 నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేల రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా రైతుల ఖాతాలో వేసిన పాపాన పోలేదని మండిపడ్డారు అధికారులు వెంటనే తుఫాను వల్ల నష్టపోయిన అన్ని పంటలను పరిశీలించి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు గతంలో ఇదేవిధంగా తుఫాను వస్తే నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉగాది పండుగ రోజు స్వయంగా ముఖ్యమంత్రి వరంగల్ కు వచ్చి నష్టపోయిన రైతులను పరామర్శించి వెంటనే నష్టపరిహారం అందించిన విషయాన్ని గుర్తు చేశారు రైతులకు



ప్రభుత్వం బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేసిందని రైతులకు బాకీ ఉన్న బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహ రాములు క్లస్టర్ ఇన్చార్జీలు మోతే జైపాల్ రెడ్డి మోటూరి రవి కొడారి రవి బండారి రమేష్ మాజీ సర్పంచ్ గొడిశాల రాంబాబు రవి కుమారస్వామి శ్రీశైలం సోమర్తి రాజులపాటి ఐలయ్య తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ పనులు ప్రారంభం



(జఫర్గడ్ ప్రతినిధి, నవంబర్ 25, తరంగాలు) : నెరవేరిన కలఎన్నో రోజులుగా ఆశతో ఎదురుచూస్తున్నసిసి రోడ్డు నిర్మాణం నియోజకవర్గ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆశీర్వాదంతో,తిమ్మంపేట గ్రామంలో బెల్దే జక్కయ్య ఇంటి నుండి పుట్టబత్తిని సారయ్య ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణం కుంబోజి మాధవులు ఇంటి నుండి రంగు సాయిలు ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణం కొరకు మొత్తంగా 20 లక్షల రూపాయలు యస్డి యఫ్ నిధుల నుండి మంజూరి కాగా, ఎస్సీ డెవలప్మెంట్ నిధుల నుండి ఎండి ఉస్మాన్ ఇంటి నుండి, జూల్ల యాకయ్య ఇంటి వరకు 5 లక్షల రూపాయల వ్యయం చే సీసీ రోడ్డు నిర్మాణానికి, నిధులు మంజూరు కావడం జరిగింది. నిన్న జరిగిన సమావేశంలో భాగంగా, సీసీ రోడ్ల నిర్మాణానికి సంబంధించిన మంజూరి పత్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మాజీ జెడ్పిటిసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్ ,మండల పార్టీ అధ్యక్షులు నూకల ఐలయ్య, మాజీ సర్పంచ్ మంద మల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సింగిరెడ్డి శేఖర్, పార్టీ సీనియర్ నాయకులు మల్లం రాజమౌళి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తాళ్లపల్లి వసంత ఆరే ఆగన్న, రత్నం, పార్టీ సీనియర్ నాయకులు కుంభోజి శ్రీనివాస్, మారపాక రవి, మండల రాకేష్, పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎద్దు ఏడ్చిన చోట ఎవుసం.. రైతు ఏడ్చిన చోట రాజ్యం బాగుపడినట్టు చరిత్రలో లేదు
- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



వరంగల్ ప్రతినిధి, నవంబర్ 25,తరంగాలు : వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ సర్కార్ రైతులను మోసం చేసిందని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు.మంగళవారం బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు హన్మకొండ బాలసముద్రం ఏకశిలా పార్క్ వద్ద బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి అధ్యక్షతన చేపట్టిన రైతు నిరసన దీక్షలో బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు బసవపురం లక్ష్మి నరసయ్య, మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు, కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి గోలి మధుసూదన్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతు నిరసన దీక్షలో వారు మాట్లాడుతూ ఎద్దు ఏడ్చిన చోట ఎవుసం.. రైతు ఏడ్చిన చోట రాజ్యం బాగుపడినట్టు చరిత్రలో లేదు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను తుంగలో తొక్కి రైతులను మోసం చేస్తూ పాలన కొనసాగిస్తున్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ చేసిన హామీ వెంటనే అమలుపరచాలే, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను మంత్రులను ముట్టడి చేస్తాం. రైతులు కష్టపడి పండించిన పంట అకాల వర్షాలతో చేతికి రాకుండా ఉండడంతో బాధాకరం, ఇలా జరగకుండా ఉండాలంటే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన అమలుపరిస్తే ఈ రైతులకు ఈ ఘోష ఉండదు కదా గోస తప్పుతది ఫసల్ బీమా యోజన అమలుపరిస్తే ఎక్కడ కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని ప్రజలకు తెలుస్తదో అని రైతులను మోసం చేస్తూ పాలన కొనసాగిస్తున్నారు. ఈ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ, ఫసల్ భీమాను అమలు చేయాలనీ, ధాన్యం కొనుగోలు వెంటనే పూర్తిగా చేయాలనీ, పెండింగ్ లో ఉన్న రైతు భరోసా డబ్బులు చెల్లించాలని, బోనస్ డబ్బులు చెల్లించాలని, పంట నష్ట



పరిహారం చెల్లించాలని, అకాల వర్షాల వల్ల పంటలు పాడవుతున్నా, చీమ కుట్టినట్టైనా లేని రేవంత్ సర్కార్. రైతన్న కష్టాలు పట్టని కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏకశిలా పార్క్ ముందు బిజెపి పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్షలో పాల్గొన్నట్లు జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తెలిపారు. ఈ దీక్ష కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్ మోహన్ రెడ్డి, జాతీయ కౌన్సిల్ మెంబర్ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యులు అజ్మీర సీతారాం నాయక్, మాజీ మేయర్ టి. రాజేశ్వర రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి, రాష్ట్ర నాయకులు రావు పద్మారెడ్డి, డాక్టర్ కాళీ ప్రసాదరావు, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, చాడ శ్రీనివాసరెడ్డి, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా,వన్నాల వెంకటరమణ, కిసాన్ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు మరియు రాష్ట్ర, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, కిసాన్ మోర్చా నాయకులు, రైతు సంఘాలు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ ఆర్సీ, నవంబర్ 25, తరంగాలు : ఎన్నికల విధులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి హెచ్చరించారు. మంగళవారం ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికారులు ఎన్నికల నియమాలను తు. చ తప్పకుండా పాటించచాలన్నారు.ఎంపీ డి ఓ లు,ఎం పి ఓ లు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి మరోసారి అవసరమైన మౌలిక సదుపాయాలు పరిశీలించాలని చెప్పారు. ముఖ్యంగా విద్యుత్, తాగు నీరు, ర్యాంపులు, తదితర సౌకర్యాలు చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగ స్వాములైన అధికారులు ,సిబ్బంది ఎన్నికల విధులు అత్యంత బాధ్యతతో నిర్వహించాలని,ఎన్నికల విధుల్లో ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించినా విధులకు హాజరు కాకపోయినా సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్. జె శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఎంపీడీవోలు, ఎంపీఓలు హాజరయ్యారు.

# అధికారుల నిర్లక్ష్యం - విద్యార్థుల చదువుకు ఆటంకం



కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్.25, తరంగాలు : మంగళవారం కేసముద్రం మండలంలోనీ కల్వలలో ఉన్న తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ హాస్టల్ నీ పరిశీలించడానికి వచ్చిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ కి డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ విద్యార్థి సంఘం తరపున కలువల మోడల్ స్కూల్ అలాగే హాస్టల్ కు సంబంధించిన సమస్యలకు సంబందించి వారికీ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్ఎ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ మాట్లాడుతూ దాదాపు యాభై మంది విద్యార్థినిలు ఉన్న హాస్టల్లో గత కొన్ని సంవత్సరాల నుండి వారికీ నాణ్యమైన భోజనం విషయంలో అలాగే రక్షణ పరమైన సమస్యలు ఉన్నాయాని ఆయా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారు స్పందించడం లేదని, వెంటనే విద్యార్థుల ఆరోగ్యం, రక్షణను దృష్టిలో పెట్టుకుని పౌష్టికమైన ఆహారంతో పాటు స్కూల్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం ఎత్తు పెంచి, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, పాఠశాలకు మంజూరు ఐనటువంటి వంటగది, డైనింగ్ హాల్ నిర్మాణాలను త్వరితగతిన నిర్మాణం చేపట్టి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా అధికారులను అదేశించాలని, అలాగే స్కూల్ లో నీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చేపట్టాలని, విద్యార్థుల నాణ్యమైన డిమాండ్లను ఎన్ని సార్లు మేరపెట్టుకున్న నెరవేర్చని జీసిడిఓ, ఎస్ఓలపై విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎ నాయకులు భువన్, నాని తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థునిల పట్ల చిత్తశుద్ధితో విధులు నిర్వహించండి

## - జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్ 25, తరంగాలు : మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కాల్వల మోడల్ స్కూల్ మరియు హాస్టల్ లో విద్యార్థులు ఆహారం మరియు ఇతర ఇబ్బందులకు గురవు-తున్నారని మంగళవారం పర్యటించడం జరిగింది.. విద్యార్థినిలకు సరైన భోజనం అందించడం లేదు. కనీస సౌకర్యాలు లేకపోవడం బాధాకరమైన విషయం.హాస్టల్ లో విద్యార్థినిలు ప్రశ్నిస్తే ఇష్టారీతిలో మాట్లాడుతూ తిడుతున్నారు. అంటూ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేయడం అధికారుల చిత్తశుద్ధి అనేది ఇక్కడ స్పష్టం అవుతుంది..రేపటి తరాలకు బంగారు భవిష్యత్తును అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు అన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

## - రాణా ప్రతాప్ రెడ్డి డిమాండ్



నర్సంపేట నవంబర్ 25 తరంగాలు : కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మండిపడ్డారు మంగళవారం వరంగల్ ఉమ్మడి జిల్లా రైతు నిరసన దీక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేయాలని ఎకరాకు 15 వేల రూపాయల చొప్పున రైతు భరోసా డబ్బులు రైతులకు చెల్లించాలని వరంగల్ రైతు డిక్లరేషన్ వెంటనే అమలుపరచాలని లేనియెడల పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు నర్సంపేట నియోజకవర్గంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలతో అనేక రైతులు పంటలకు తీవ్ర నష్టం జరిగిందని రాష్ట్రవ్యాప్తంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించి రాష్ట్రంలో ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలని రాణా ప్రతాప్ డిమాండ్ చేశారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి - మంత్రి పొన్నం ప్రభాకర్



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మం పొన్నం ప్రభాకర్ అన్నారు. మహిళా ఉన్నతి - తెలంగాణ ప్రగతి మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు ప్రభుత్వం విడుదల చేసింది. హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన 7 మండలాలకు హైదరాబాద్ లోని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారిక నివాస గృహంలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు చెక్కులు అందించారు.హుస్నాబాద్ లోని 7 మండలాల్లోని 5329 స్వయం సహాయక సంఘాలకు 5 కోట్ల 66 లక్షల 16 వేల రూపాయల వడ్డీ రుణాలు చెక్కులు పంపిణీ చేశారు. అందులో హనుమకొండ జిల్లాకి సంబంధించి ఎల్కతుర్తి , భీమదేవరపల్లి మండలాలకు సంబంధించి 1642 మహిళా సంఘాలకు ఒక కోటి 59 లక్షల 58 వేల రూపాయల వడ్డీలేని రుణాలు అందించడం జరిగింది. ఇందులో ఎల్కతుర్తి మండలానికి 775 మహిళా సంఘాలకు 74 లక్షల 42000 , భీమదేవరపల్లి మండలానికి 867 మహిళా గ్రూపులకు 85 లక్షల 16 వేల రూపాయల వడ్డీలేని రుణాలు చెక్కులను అందించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 304 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు మహిళా సంఘాలకు విడుదల చేసిందని హుస్నాబాద్ నియోజకవర్గంలోనీ 7 మండలాలకు 5 కోట్ల 66 లక్షల 16 వేల రూపాయలు చెక్కులు ఇవ్వడం జరిగిందన్నారు. వడ్డీలేని రుణాలు పొందిన మహిళా సంఘాలకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రంలో పరిశ్రమలకు లోన్ కావాలన్నా బ్యాంకర్లు మహిళా సంఘాలకు లోన్లు ఇవ్వడానికి ముందుకు రావడం శుభపరిణామం అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనీ ఆకాంక్షించారు. మహిళా సంఘాలకు ప్రభుత్వం ఎన్ని కోట్లు అయినా లోన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. మహిళా సంఘాలకు రుణాలకు సంబంధించి వడ్డీలు ప్రభుత్వమే చెల్లిస్తుందని పేర్కొన్నారు.18 సంవత్సరాల పైన మహిళలందరూ మహిళా సంఘాల్లో చేరి ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. మహిళలకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉ ంటుందనీ, ప్రజా పాలన ప్రభుత్వం ఆడబిడ్డలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

## - వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు



వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 25, తరంగాలు : మహిళల ఆర్థిక అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు.మంగళవారం వర్ధన్నపేట మున్సిపాలిటీలోనీ ఎమ్మెల్యే అధికార క్యాంప్ కార్యాలయ ఆవరణలో పర్వతగిరి, వర్ధన్నపేట, ఐనవోలు,హాసన్ పర్తి మండలాలకు చెందిన మహిళ సంఘాలకు ఇందిరమ్మ స్వయం సహాయక వడ్డీలేని రుణాల చెక్కులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావుతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న కుటుంబాలకు రేషన్ బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా నిలబెట్టడం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రతి ఏడాది రూ. 25 వేల కోట్లకు తగ్గకుండా మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందిస్తూ, వాటికి వడ్డీ భారం లేకుండా ప్రభుత్వం తరపునే వడ్డీలను చెల్లించడం కొనసాగుతోందని తెలిపారు. తాజాగా రూ.304 కోట్ల వడ్డీలను చెల్లించినట్టు పేర్కొన్నారు. దీంతో ఇప్పటివరకు గ్రామీణ సంఘాలకు రూ. 1,118 కోట్ల వడ్డీ రహిత రుణాలు చేరాయన్నారు.ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వమని, ఆడబిడ్డల ఆర్థిక భద్రత కోసం వేల కోట్ల రూపాయల నిధులను సమకూరుస్తూ, వారి అభివృద్ధికి దారితీసే పథకాలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే నాగరాజు గారు తెలిపారు. మహిళలపై వడ్డీల భారం లేకుండా ప్రభుత్వమే వాటిని భరిస్తోందని, మహిళల సాధికారతను శాశ్వతంగా నిలబెట్టే విధానాలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.గత ప్రభుత్వం మహిళా సంఘాలకు చెల్లించాల్సిన రూ. 3,500 కోట్ల వడ్డీలను ఎగవేసిందని, స్వయం సహాయక మహిళలు కష్టపడి పొదుపుగా పెట్టుకున్న అభయహస్తం నిధులను కూడా కాజేసిందని గుర్తు చేశారు. మహిళల కష్టాన్ని దోచుకున్న బీఆర్ఎస్ పెద్దలకు మహిళా సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కే లేదని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం మహిళా సంఘాలకు నిధులను పారదర్శకంగా, సకాలంలో అందిస్తూ వారి ఆర్థిక శక్తిని మరింతగా పెంచే దిశగా కృతనిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.మహిళా సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, తాము అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, మహిళ తలుచుకుంటే కుటుంబం బాగుపడుతుందని, కుటుంబం బాగుంటే గ్రామం బాగుంటుందని, గ్రామాలు బాగుంటే దేశం బాగుంటుందని, మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని అన్నారు. మామునూరు ఎయిర్పోర్టు ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్య రాణి, సీఆర్డీఓ రాంరెడ్డి, ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్





నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, టౌన్ అధ్యక్షులు మైస సురేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, సంబంధిత అధికారులు,మహిళ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యరంగంపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ - వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు








వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 25, తరంగాలు : విద్య,వైద్యరంగంపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట,పర్వతగిరి, ఐనవోలు మండలాల ప్రజల దీర్ఘకాలిక అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని, ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద 100 పడకల ఆధునిక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి సుమారు రూ. 28 కోట్ల నిధులతో నిర్మించబడనున్న ఈ ఆసుపత్రికి భూమిపూజను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, టీజీ క్యాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వర్ధన్నపేట అభివృద్ధికి నోచుకోలేదని, గత ప్రభుత్వంలో శిలాఫలకాలు వేశారే తప్ప అభివృద్ధి పనులు చేపట్టలేదని, ప్రజా ప్రభుత్వంలో చిత్తశుద్ధితో వర్ధన్నపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని అన్నారు. వంద పడకల ఆసుపత్రి ఈ ప్రాంత ప్రజల కళ అని, అన్ని మండలాల ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో ఉప్పరపల్లి వద్ద వంద పడకల ఆసుపత్రి పనులను చేపడుతున్నామని, వీలైనంత త్వరగా ఆసుపత్రి పనులను పూర్తి చేస్తామని చెప్పారు. ఈ ప్రాంతంలోని డయాలసిస్ పేషెంట్లు వైద్యం కోసం ఎంజీఎం వెళ్లాల్సి వస్తుందని, వర్ధన్నపేట నియోజకవర్గానికి డయాలసిస్ సెంటర్ మంజూరు అయిందని, డయాలసిస్ సెంటర్ మంజూరుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహలకు ప్రత్యేకత కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. త్వరలోనే మున్సిఫ్ కోర్టు ప్రారంభమవుతుందని, కోర్టు ఏర్పాటు అయితే ఈ ప్రాంత ప్రజలకు హనుమకొండకు వెళ్లాల్సిన అవసరం ఉండదని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో విద్య, వైద్యం, క్రీడారంగ బలోపేతంపై ప్రత్యేక ఫోకస్ పెట్టామని, త్వరలోనే నియోజకవర్గానికి స్టేడియం మంజూరు అవుతుందన్నారు. ఇటీవల వరంగల్ జిల్లా కలెక్టర్ జల సంరక్షణలో అవార్డును అందుకున్నారని, కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. మహిళా కలెక్టర్ అయిన అనునిత్యం ప్రజల్లో ఉంటూ మెరుగ్గా పనిచేస్తున్నారని, వరంగల్ ను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే లక్ష్యంగా కలెక్టర్ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ 100 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని ప్రభుత్వం ఆమోదించింది. ప్రజలు సమీప ప్రాంతాల్లోనే నాణ్యమైన ఆరోగ్య సేవలను పొందేలా ఆధునిక పరికరాలు, ప్రత్యేక వైద్య విభాగాలు, సిబ్బంది నియామకాలు అన్నింటినీ ప్రాధాన్యతతో అమలు చేస్తాం. ఈ ఆసుపత్రి ద్వారా అత్యవసర సేవలు, ప్రసూతి సేవలు, శస్త్రచికిత్సలు, పిల్లల వైద్య సేవలు వంటి సౌకర్యాలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. అంబులెన్స్ సేవలతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు త్వరితగతిన చికిత్స అందేలా అన్ని ఏర్పాట్లు చేస్తాము. వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు మండలాలకు ఈ ఆస్పత్రి ఎంతో మేలు చేస్తుంది. ప్రాంతం అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకం. ప్రజల విశ్వాసానికి తగిన విధంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను కూడా ముందుకు తీసుకెళ్తాం అని అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి మాట్లాడుతూ... వర్ధన్నపేట నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతమని, మామునూరు ఎయిర్పోర్ట్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుతో ఎంజీఎం ఆస్పత్రిపై భారం తగ్గుతుందని, 1-2 సంవత్సరాలు ఆస్పత్రి నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని, ప్రస్తుతం 300, 400 ఓపి పేషెంట్లు వస్తున్నారని, భవిష్యత్తులో ఓపీ పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, మెడికల్ హబ్ గా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, వరంగల్ జిల్లా డిఎంహెచ్ఓ సాంబ శివరావు, డి సి హెచ్ రామ్మూర్తి, సూపరింటెండెంట్ నరసింహ స్వామి, ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, టౌన్ అధ్యక్షులు మైస సురేష్, పర్వతగిరి మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపల్లి యాదగిరి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అక్బర్, రవీందర్ రెడ్డి, శ్రీపాది సతీష్,గుంటి కుమారస్వామి, గడ్డం సమ్మయ్య, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేం నరేందర్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మురళీ నాయక్, జిల్లా అధ్యక్షురాలు డా. భూక్యా ఉమా మురళీ నాయక్



మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్. 25,తరంగాలు : మహబూబాబాద్ జిల్లా నూతనంగా నియమితులైన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు డా భూక్యా ఉమా మురళీ నాయక్ , తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి డా. ఉమా మురళీ నాయక్ కి అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# కార్పొరేట్ స్కూళ్లు సమయపాలన పాటించండి

**- తెలంగాణ జన సమితి పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ఎలిశాల రాజేష్**



వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 25,తరంగాలు : కార్పొరేట్ స్కూళ్లు సమయపాలన పాటించండని, తల్లిదండ్రులు ఇబ్బందులకు గురవు-తున్నారని తెలంగాణ జన సమితి పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ఎలిశాల రాజేష్ అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గం ఇన్చార్జ్ ఎలిశాల రాజేష్ మాట్లాడుతూ కార్పొరేట్ స్కూల్ యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తూ మీరు సమయపాలన పాటించండి ఉదయం 9 గంటలకు స్కూల్ బస్సులు స్టార్ట్ చేస్తే 10 గంటల వరకు మీ స్కూల్లోకి వస్తాయని, సాయంత్రం ఐదు గంటల లోపు పిల్లల్ని ఇంటికి పంపండి బస్సులు ఉదయం 7 గంటలకు స్కూల్ లోకి చిన్న పిల్లల్ని తీసుకుపోవడం వల్ల ఆరోగ్యరీత్యా ఇబ్బందులకు గురవుతున్నారు. తల్లిదండ్రులు లక్షల రూపాయలు ఫీజులు చెల్లిస్తూ హాస్పిటల్స్ చుట్టూ వేలాది రూపాయలు ఖర్చు పెడుతూ తిరుగుతున్నారు. వాతావరణం లో మార్పుల వల్ల మీరు ఉదయం ఏడు గంటలకే పిల్లల్ని స్కూల్ కి తీసుకెళ్లి తిరిగి సాయంత్రం 6 గంటలకు ఇంటికి పంపడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారు. దయచేసి సమయపాలన పాటించండి పిల్లల జీవితాలతో ఆడుకోకండని, పైసల కోసం స్కూలు నడపకండి పిల్లల భవిష్యత్తు కోసం ముందుకు నడవండన్నారు. సమయపాలన పాటించకపోతే తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో ప్రతి స్కూలు ముందు ధర్నాలు చేస్తామని హెచ్చరిస్తూ ఈ విషయాన్ని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం సార్ దృష్టికి కూడా తీసుకువెళ్తామని ప్రభుత్వానికి కూడా లేఖ రూపంలో అందజేస్తామని, రాబోయే రోజుల్లో పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే సమయపాలన కచ్చితంగా పాటించాలని అన్నారు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com